క్లుప్తంగా

తపాలా సేవలపై అవగాహన

బేల: మండలంలోని సదల్‌పూర్ గ్రామంలో గురువారం తపాలా శాఖ ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ పోస్టాఫీస్‌ల్లో అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఆదిలాబాద్ సబ్ డివిజన్ ఎంవో రమేశ్ మాట్లాడుతూ.. తపాలా పొదుపు పథకం, గ్రామీణ తపాలా జీవిత బీమా, మహిళ సమ్మాన్ పథకం, సుకన్య సమృద్ధి యోజన సేవల గురించి వివరించారు. సర్పంచ్ పెందుర్ శారద రాందాస్, బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్ దిగాంబర్ పాటిల్, ప్రణీత్, లక్ష్మణ్, రితేష్, సంజయ్, కొరంగే శ్యాంరావు, సిడాం కుషాల్ రావు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఇచ్చోడ: పదో తరగతి వార్షిక ఫలితాల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జీసీడీవో మెస్రం ఛాయ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలను ఆమె సందర్శించి, విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. చదువులో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఆమె వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాత్తె ఉత్తం దాస్, తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

బజార్‌హత్నూర్: బడుగుబలహీన వర్గాల ప్రజలు రాజ్యాధికారం సాధించాలంటే బహుజన సమాజ్ పార్టీని రాష్ట్రంలో బలోపేతం చేయాలని బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి మెస్రం జంగుబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గడుగు మహేందర్, చిలుముల పంచాక్షరి, శ్రీనివాస్, పోశెట్టి, పాముల అనిల్, రాజ్ కుమార్, అరవింద్ నాగరావ్, ఈశ్వర్, రాజు పాల్గొన్నారు.

'ఆదివాసీల అరెస్టు రాజ్యాంగ విరుద్ధం'

గుడిహత్నూర్: జిల్లా కేంద్రంలోని సర్వే నంబరు 72లో ఎనిమిది సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకొని నివాసముంటున్న ఆదివాసీలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని శాంతియుతంగా పాదయాత్ర చేపడితే వారిని అక్రమంగా అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని తుడుందెబ్బ మండలాధ్యక్షుడు మెస్రం నాగ్‌నాథ్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీలకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. ఆయన వెంట గోవింద్‌రావ్, గంగాధర్, తదితరులు ఉన్నారు.


పాఠశాల పరిశీలన

బోథ్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బూ గుప్తా గురువారం పరిశీలించారు. శుక్రవారం నుంచి పాఠశాలల్లో అల్పాహార పథకం ప్రారంభించనున్న సందర్భంగా ఆమె పాఠశాలను సందర్శించి పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక

గుడిహత్నూర్: రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు తోషం బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం కనక అభిమాన్ తెలిపారు. గురువారం ఉట్నూర్‌లోని కుమురం భీం కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఆశ్రమ పాఠశాలల జోనల్‌స్థాయి క్రీడోత్సవంలో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

ప్రధానోపాధ్యాయుడికి సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: మండలంలోని మర్కగూడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న మెస్రం రవీందర్ ముత్నూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందడంతో పీఆర్‌టీయూ నాయకులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆడే ప్రేమ్‌దాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పవార్ అంబాజీ, ఉపాధ్యాయులు గేడం శ్రీరాం, రాథోడ్ నరేశ్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

తాంసి: చట్టాలపై ప్రతిఒక్కరికీ అవగాహన ఉండాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్‌పాండే అన్నారు. గురువారం భీంపూర్ మండలంలోని గోన, బెల్సరీరాంపూర్, రేణిగూడ, కైరిగూడ గ్రామాల్లో సదస్సులు నిర్వహించి గిరిజనులకు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం అందర్‌బంద్ గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలను పరిశీలించారు. సర్పంచ్‌లు శంకర్, బదర్, గోవింద్‌రావు, పాఠశాల హెచ్‌ఎం రాజశేఖర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

అడవి జంతువులతో పరేషాన్

- పంటలను నాశనం చేస్తున్న అడవి పందులు, కోతులు
- ఆర్థికంగా నష్టపోతున్న రైతులు



కోతులు తిన్న పత్తి కాయలను చూపుతున్న రైతు

సిరికొండ: ఈఏడాది వాతావరణం అనుకూలించడంతో పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. అయితే రాత్రి సమయంలో అడవిపందులు, కోతులు అన్నదాతలకు కునుకు లేకుండా చేస్తున్నాయి. పత్తి, సోయా పంటలపై దాడులు చేస్తూ.. ధ్వంసం చేస్తున్నాయి. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

పగలు కోతులు..రాత్రి పందులు

రైతులకు అడవి జంతువుల భారీ నుంచి పంటలను కపాడుకోవడం సవాల్‌గా మారింది. పండించిన పంటలను అడవి పందులు, కోతులు గుంపులు గుంపులుగా వచ్చి ధ్వంసం చేస్తున్నాయి. కోతులు పత్తి కాయలు, సోయా, మినుము, పెసర పంటలను తింటూ.. నాశనం చేస్తున్నాయి. రాత్రి సమయంలో పందులు పంటలను ధ్వంసం చేస్తున్నాయి. కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పంటలను ఒక్కరాత్రికే నష్టం చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

సోలార్ కంచె ఏర్పాటు చేసినా..

పంటలకు కాపాడుకునేందుకు రైతులు పొలాల చుట్టూ సోలార్ కంచె ఏర్పాటు చేసుకుంటున్నారు. సోలార్ ఏర్పాటుతో పందులకు షాక్ వస్తుంది. వీటి ద్వారా ఎలాంటి ప్రాణహాని ఉండదు. ఎకరానికి సుమారుగా పది వేల వరకు ఖర్చు చేసి కంచె ఏర్పాటు చేసుకుంటున్నారు. వీటి కొంత వరకు పంటను పందుల భారీ నుంచి కాపాడుకుంటున్నారు. అయితే కోతులు మాత్రం కంచె పైనుంచి దూకి పంటలను నాశనం చేస్తున్నాయి.

నివారణ చర్యలు చేపట్టాలి

ప్రభుత్వం అడవి పందులను నివారించాలని ఆదేశాలు జారీ చేసినా.. క్షేత్రస్థాయిలో అధికారులు అమలు చేయడం లేదు. ఎలాంటి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడం లేదని రైతులు ఆవేదనం వ్యక్తం చేస్తున్నారు. వన్యప్రాణుల బెడద నుంచి పంటలను కాపాడడంలో అధికారులు విఫలమవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

గుంపులుగా వస్తున్నాయి

కోతుల భారీ నుంచి పంటలను కాపాడుకోవడం చాలా కష్టంగా మారింది. ఒకేసారి గుంపు గుంపులుగా పంటలపై దాడి చేసి నష్ట పరుస్తున్నాయి. రాత్రి సమయంలో అడవిపందులు పంటలపై దాడులు చేస్తూ.. నాశనం చేస్తున్నాయి. దీంతో ఆర్థికంగా నష్టపోతున్నాం.

– సూర్యవంశీ దత్తురాం, రైతు, సిరికొండ

చేనులోనే ఉంటున్నాం



పంటను అడవి జంతువుల భారీ నుంచి కాపాడుకోవడం కోసం చేనులోనే ఉండాల్సి వస్తుంది. పంటలను ఎన్నో తిప్పలు పడి పండిస్తే ఒక్క రాత్రిలోనే వన్యప్రాణులు నాశనం చేస్తున్నాయి. అధికారులు అడివిజంతువుల భారీ నుంచి పంటలను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి.

– గోర్పండ్ ఆనంద్‌రావు, రైతు, సిరికొండ

విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట



చెక్కు అందజేస్తున్న జోగు ప్రేమేందర్

ఎదులాపురం: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఇంటర్ జూనియర్ కళాశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ప్రభుత్వం కళాశాలల్లో అన్ని వసతులు కల్పిస్తుందన్నారు. కళాశాలకు చెందిన విద్యార్థుల వార్షిక పరీక్ష ఫీజులను జోగుఫౌండేషన్ ద్వారా చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి కళాశాల యజమాన్యానికి రూ.13 వేలు అందజేశారు. నాయకులు సాజి దొద్దీన్, జాగృతి అధ్యక్షుడు రంగినేని శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు అండగా..

నిరుపేద పేదలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు గురువారం చెక్కులు పంపిణీ చేశారు. కౌన్సిలర్లు ఆవుల వెంకన్న, వెనుగంటి ప్రకాశ్, ఇబ్బు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న



బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

జైనథ్: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే శ్రీరామ రక్ష అని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో బతుకమ్మ చీరుల, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, తుమ్మల వెంకట్ రెడ్డి, పురుషోత్తం యాదవ్, పెందూర్ దేవన్న, తల్లెల చంద్రయ్య పాల్గొన్నారు.

పనిచేసే వారికే పట్టం కట్టాలి

ఆదిలాబాద్‌టౌన్: పనిచేసే వారికే పట్టం కట్టాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం కైలాస్‌నగర్‌లో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. రూ.5 కోట్ల నిధులతో ఆడిటోరియం పనులు ప్రారంభించారు. అనంతరం రూ.50 లక్షల నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కౌన్సిలర్ అజయ్, అర్చన, రామ్‌కుమార్, సాజొ దిద్దిన్ పాల్గొన్నారు.

వివేకానందుడి స్ఫూర్తితో ముందుకు సాగాలి

ఎదులాపురం: వివేకానందుడి స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని నడిబొడ్డున ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణతో పాటు కిసాన్ చౌక్‌లోని నూతన విగ్రహాలను గురువారం ఆవిష్కరించారు.

మున్సిపల్ ఎంప్లాయీస్ కార్యవర్గం

కైలాస్‌నగర్: ఆదిలాబాద్ మున్సిపల్ ఎంప్లాయీస్ (టీఎన్జీవోస్ అనుబంధ) నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా జాదవ్ కృష్ణ, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా ఓరగంటి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శిగా నూస్రత్ అలీతో పాటు మరో 15 మందిని ఎన్నుకున్నారు. మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్, టీఎన్జీవో అధ్యక్షుడు అశోక్ నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించారు.

ఆర్యవైశ్య రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా సంతోష్

ఆదిలాబాద్‌టౌన్: ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ చైర్మన్‌గా ఆదిలాబాద్ పట్టణానికి చెందిన జనగం సంతోష్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తెలిపారు. గురువారం ఆయనకు నియామక పత్రం అందజేశారు.

'అందరి చూపు బీఆర్‌ఎస్ వైపే'

బోథ్: నియోజకవర్గంలో అందరి చూపు బీఆర్‌ఎస్ వైపే ఉందని ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని చింతల్‌బోరి గ్రామంలో నాథ్ క్రుప జోగి కులసంఘం నాయకులు గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. సంఘం అధ్యక్షుడు రంగనాథ్, ఉప సర్పంచ్ సోంనాథ్‌లతో పాటు పలువురికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అల్లకొండ ప్రశాంత్, మహిపాల్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

వైద్య శిబిరం

నార్నూర్: మండలంలోని భీంపూర్ కొలాంగూడలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో జ్వరంతో బాధపడుతున్న గిరిజనులకు మండల కేంద్రంలోని సీహెచ్‌సీకి రిఫర్ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ చరణ్‌దాస్ మాట్లాడుతూ.. వాతావరన మార్పుల కారణంగా జలుబు, దగ్గుతో బాధపడుతున్నారని తెలిపారు. ఏఎన్‌ఎం శ్యామక, సర్పంచ్ రాథోడ్ విష్ణు, ఉప సర్పంచ్ రుక్మిణి, హెల్త్ అసిస్టెంట్ జవహర్ పాల్గొన్నారు.

'ఎస్టీ జాబితాలో చేర్చాలి'

ఇంద్రవెల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కైతి లబానా (మథుర)లను ఎస్టీ జాబితాలో చేర్చాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు థాన్‌సింగ్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బంతిలాల్, అమర్సింగ్, బిసన్‌సింగ్, చందానాయక్, రత్తినాయక్, బద్దుసింగ్, గోపాల్‌సింగ్ పాల్గొన్నారు.

క్రీడా పోటీలు విజయవంతం చేయండి

ఇచ్చోడ: ఇచ్చోడ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో ఈనెల 13 నుంచి 15 వరకు నిర్వహించే జోన్‌స్థాయి క్రీడ పోటీలు విజయవంతం చేయాలని సొసైటీ స్పోర్ట్స్ ఆఫీసర్ రవికుమార్, ఆర్సీవో గంగాధర్, జోనల్ స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్‌లు అన్నారు. గురువారం గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో క్రీడా మైదానాన్ని పరిశీలించారు. ప్రిన్సిపాల్ రత్నకుమారి, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరావు, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ అశ్విని, పీఈటీలు నందిని, గంగామణి, లత, ప్రతాప్ పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

గుడిహత్నూర్: వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పత్తి, సోయా పంటల్లో తెగుళ్లు పెరిగాయని వీటి నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి రేవతి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఏఈవోలతో వేర్వేరుగా చేపట్టిన క్షేత్ర సందర్శనలో రైతులకు అవగాహన కల్పించారు. గులాబీ రంగు పురుగు నివారణకు ఫిరమోన్ ట్రాప్స్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.

గడ్డం వెంకటస్వామి జయంతి

ఆదిలాబాద్‌రూరల్: మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ చౌరస్తాలో బ్రహ్మ అసోసియేషన్ కార్యాలయంలో గడ్డం వెంకటస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి బాబన్న, రమేశ్, సత్యనారాయణ, సాయిబాబా, వెంకటస్వామి, ప్రకాష్, బంజ భూమన్న, కిరణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ నిర్మించాలి

ఆదిలాబాద్‌రూరల్: తమ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో రైల్వే ట్రాక్‌పై అండర్ బ్రిడ్జి బదులు ఫ్లైఓవర్ నిర్మించాలని ఆదిలాబాద్ రూరల్ మండలంలోని జందాపూర్ గ్రామానికి చెందిన ప్రజలు ఆర్డీవో స్రవంతి, రైల్వే అధికారులను కోరారు. గ్రామ పంచాయతీ నుంచి ఎన్‌వోసీ తీసుకెళ్లడానికి గురువారం వచ్చిన రైల్వే, రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఫ్లైఓవర్ నిర్మించాలని తీర్మాణం చేసి అధికారులకు అందజేశారు. ఆదిలాబాద్ రూరల్ తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఉల్లాస్, రైల్వే డీఈ, రెవెన్యూ సర్వేయర్ పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

ఇంద్రవెల్లి: ఆదివాసీల ఆరాధ్య దైవం కేస్లాపూర్ నాగోబా ఆలయ మురాడి పనులు వేగవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. గురువారం పనులు పరిశీలించి, నాణ్యతతో చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్ పాల్గొన్నారు.

'సీఎం కేసీఆర్ రాజీనామా చేయాలి'

ఆదిలాబాద్‌టౌన్: గ్రూప్– 1 రద్దుతో పాటు లీకేజీలపై సీఎం కేసీఆర్ నైతిక బాధ్యత వహిస్తూ.. తన పదవికి రాజీనామా చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బస్టాండ్ ఎదుట ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం రహదారిపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి కొత్త ఉద్యోగాలకు సక్రమంగా నోటిఫికేషన్లు ఇవ్వలేదని ఆరోపించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి నిఖిల్, రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ మెంబర్ మహేష్, సంజయ్ పాల్గొన్నారు.

అమిత్‌షా సభ విజయవంతం చేయండి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ బ్రహ్మానంద్

గుడిహత్నూర్: జిల్లా కేంద్రంలో ఈనెల 10న నిర్వహించే అమిత్‌షా సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మణ్ కేంద్రే, జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్ కోరారు. గురువారం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు ప్రజలను సభకు తీసుకు రావాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. సమావేశంలో ఎంపీపీ భరత్, మండలాధ్యక్షుడు జాడి సుభాష్, జాదవ్ విజయ్, కొండిబా, శంకర్, జగన్, బాలాజీ, రవి, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: ఈనెల 10న ఆదిలాబాద్‌లో నిర్వహించే అమిత్ షా సభకు కార్యకర్తలు, నాయకులు భారీగా తరలిరావాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుభాష్ సూర్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గొర్ల రాజు యాదవ్, చాబంతుల కృష్ణ, తుకారాం వెంకటేశ్, రవీందర్, శేఖర్ పాల్గొన్నారు.

8న ముదిరాజ్ ఆత్మగౌరవ సభ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నేరడిగొండ: సికింద్రాబాద్ మైదానంలో ఈనెల 8న నిర్వహించే ముదిరాజ్ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేందర్ శివయ్య ముదిరాజ్ కోరారు. గురువారం కుమారి గ్రామంలో సభ పోస్టర్ ఆవిష్కరించారు. బీసీ సామాజిక వర్గంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లను రాజకీయ పార్టీలు చిన్నచూపు చూస్తున్నాయన్నారు. అధికార పార్టీ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఒక్క ముదిరాజ్‌కు సీటు కేటాయించకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో కుమారి సింగిల్‌విండో చైర్మన్ మందుల రమేశ్, నాయకులు శ్రీనివాస్, గోండ్ల భోజరాజు, గంగాధర్, సుంకరి రాములు, మల్లేష్, సంతోష్, దేవేందర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆవిర్భావ సభ..

ఉట్నూర్‌రూరల్: హైదరాబాద్‌లోని ఉస్మానియ యూనివర్సిటీలో ఈనెల 9న నిర్వహించే డీఎస్పీ విద్యార్థి విభాగం ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని డీఎస్పీ ఎస్‌డబ్ల్యూ జిల్లా బాధ్యులు హరిప్రసాద్ మహరాజ్ అన్నారు. గురువారం ప్రెస్‌భవన్‌లో కరపత్రాలు ఆవిష్కరించారు. డీఎస్పీ స్టూడెంట్ విభాగం నాయకులు శంకర్, శ్యాం, అశోక్, శివ, లక్ష్మణ్, తరుణ్, భీంరావు, జంగు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



చేప పిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే బాపురావు

బజార్‌హత్నూర్: బడుగు బలహీనవర్గాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండలంలోని దేగమ చెరువులో 8 లక్షల చేప పిల్లలు, 4 లక్షల రొయ్య పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల కేంద్రంలోని రైతువేదికలో 52 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఆడపడుచులకు బతకమ్మ చీరలు, యువతకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. తహసీల్దార్ శంకర్, ఎంపీడీవో చౌహన్ రాధ, మండల కన్వీనర్ కానిండే రాజారాం, సర్పంచ్ పరచ లావణ్య, ఎంపీటీసీ లక్కం తిరుమల, ఎంపీవో మహేందర్ రెడ్డి, ఏపీఎం గణేష్, మురళీధర్, కైలాస్ సింగ్, చందర్‌సింగ్, హరిలాల్ పాల్గొన్నారు.

సంక్షేమంలో నంబర్ వన్

గుడిహత్నూర్: ప్రజా సంక్షేమంలో రాష్ట్రం నంబర్ వన్‌గా ఉందని ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం ఎంపీడీవో సమావేశ మందిరంలో బతుకమ్మ చీరలు, పంచాయతీలకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ భరత్, జెడ్పీటీసీ పతంగే బ్రహ్మానంద్, ఎంపీడీవో సునీత, ఎంపీవో లింగయ్య, ఏపీఎం లీలారాణి, కరాడ్ బ్రహ్మానంద్, షగీర్‌ఖాన్ పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

ఇచ్చోడ: మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుందన్నారు. బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, ఆత్మ చైర్మన్ రవీందర్, రాథోడ్ ప్రకాశ్, ముస్తాఫా, దాసరి భాస్కర్, వెంకటేశ్, పురుషోత్తంరెడ్డి, రాథోడ్ ప్రవీణ్, ఎంపీడీవో రాంప్రసాద్ పాల్గొన్నారు.

తాంసి: యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కిట్లు అందిస్తుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం భీంపూర్ మండల కేంద్రంలోని రైతువేదికలో స్పోర్ట్స్ కిట్లు, బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఎంపీపీ రత్నప్రభ సంతోష్, జెడ్పీటీసీ సుధాకర్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ నారాయణ, లింబాజీ, నరేందర్, రాజన్న, హనుమాన్‌దాస్, ఏపీఎం ప్రసాద్ పాల్గొన్నారు.

బీజేపీ గెలుపునకు కృషి చేయాలి

ఇచ్చోడ: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపునకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కేంద్రే నారాయణ అన్నారు. గురువారం సాయిబాబా ఆలయంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా మచ్చ అజయ్, ఉపాధ్యక్షుడిగా రాజు, కార్యదర్శిగా రామారావు, సోషల్ మీడియ కన్వీనర్‌గా భారత్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సూర్యకాంత్ గిత్తె, గుమ్మడి భీం రెడ్డి, కొల్లురి చంద్రశేఖర్, పోశెట్టి పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ



పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్



చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

బోథ్: మండల పరిషత్ కార్యాలయం వద్ద మహిళలకు ఎంపీపీ తుల శ్రీనివాస్ గురువారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎంపీటీసీలు మహేందర్, రజియా బేగం, బండారి శ్రీధర్ రెడ్డి, కదం ప్రశాంత్, ప్రమీల, ఏపీఎం మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: ఆడబిడ్డలకు కానుకగా ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుందని బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో మహిళలకు బతుకమ్మ చీరలను, యువకులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, రుక్మాన్‌సింగ్, సర్పంచ్ పెంట వెంకట రమణ, శివారెడ్డి, ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఏలేటి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత

ఆదిలాబాద్‌టౌన్: మహిళల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. పట్టణంలోని కేఆర్‌కే కాలనీలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, వార్డు కౌన్సిలర్ అంజుబాయి పాల్గొన్నారు.

తాంసి: మండలంలోని పొన్నారి గ్రామంలో గురువారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. సర్పంచ్ అశోక్ మహిళలకు బతుకమ్మ చీరలు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేఖ రఘు, ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, లింగారెడ్డి, రమణ, చంద్రన్న, దేవేందర్ పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని రైతువేదికలో గురువారం జెడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, ఎమ్మెల్సీ దండేవిఠల్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ప్రతిఒక్కరికీ చీరలు అందే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ బాలాజీ, ఎంపీడీవో తిరుమల, ఎస్సైరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలోని వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో గురువారం ఎంపీపీ పెందుర్ అమృత్‌రావు, తహసీల్దార్ ప్రవీణ్, ఎస్సై శ్రీకాంత్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న కానుకను ప్రతిఒక్కరూ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వెలుగు మండల సమాఖ్య ఏపీఎం సంతోష్ కుమార్, సుజాత, వీవోఏలు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండలంలోని సిరిచెల్మ పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ అబ్దుల్ అజీం గురువారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బతుకమ్మ పండుగకు ప్రభుత్వం కానుకలు అందిస్తుందన్నారు. ఐకేపీ సిబ్బంది, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం'

కైలాస్‌నగర్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. గురువారం పట్టణంలోని తన నివాసంలో కాంగ్రెస్ మైనార్టీ జాయింట్ సెక్రటరీగా ఇర్ఫాన్, షాద్‌నగర్ ప్రెసిడెంట్‌గా గౌస్, న్యూ హౌసింగ్ బోర్డు ప్రెసిడెంట్‌గా షర్ఫుద్దీన్‌లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. నాయకులు షేక్ కలీమ్, రసూల్ ఖాన్, షేక్ సమీర్, నర్సింలు, ముర్తుజా మినాజ్, వసీం పాల్గొన్నారు.

చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి

గుడిహత్నూర్: ఏజెన్సీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని జైఆదివాసీ యువశక్తి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక కుమురం భీం విగ్రహం వద్ద నివాళులర్పించారు. అనంతరం తహసీల్దార్ కవితారెడ్డికి వినతిపత్రం అందజేశారు. బిపిన్ గావండే, మెస్రం ప్రకాష్, వడ్డి ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.